# 23

# నశించుచున్న రాజ్యముపై అధికార స్థానము వహించిన శక్తిగల రాజు

## ఇశ్రాయేలు రాజైన యరొబాము II

## (2 రాజులు 14:23-29)

కనిపించేవి మోసపూరితమైనవి. వాస్తవానికి భయంకరమైన వ్యాధితో బాధపడుతూ, మంచి ఆరోగ్యము గలవానిగా కనిపించే ఎవరైనా నీకెప్పుడైనా తెలుసా? కొన్ని సంవత్సరాల ముందు జూన్‌లో నా బంధువును చూచిన గుర్తున్నది నాకు. నేను చూచినంతవరకు అతడా సమయములో ఆరోగ్యంగా, ఆనందంగా కనిపించాడు. తరువాత సంవత్సరం మార్చిలో అతడు మరణించాడని విన్నప్పుడు నేను ఆశ్చర్యపోయాను. అతడు తీవ్రమైన కాన్సర్‌తో బాధపడటం స్పష్టం - పోయినసారి నేనతనిని చూచినప్పుడు ఆ సంగతి నేనెరుగుదును. అతడు తన రోగాన్ని గూర్చిన వాస్తవాన్ని తన సన్నిహితులకు కూడ తెలియకుండ తనలోనే ఉంచుకొన్నందున మరణం అకస్మాత్తుగా వచ్చింది. ఒక వేళ నీకు కూడ ఆలాంటి అనుభవం కలిగియుండవచ్చును. మనం ఒక వ్యక్తిని చూచుట ద్వారా ఆ వ్యక్తి ఎంత ఆరోగ్యంగా ఉన్నాడో మనమెప్పుడూ కచ్చితంగా చెప్పలేము.

జీవితంలో ఇతర సందర్భాలలో ఇలాంటి పరిస్థితులే సంభవించవచ్చును. అభివృద్ధి చెందుతున్నవని నేననుకొనిన వ్యాపారాలు, కేవలం దివాళ తీయటం నాకు తెలుసు. కొన్ని సార్లు ఎలాంటి విచారపు ఛాయలు కనుబరచని కొందరు వ్యక్తులు ఆత్మహత్యలు చేసుకొంటారు. గమనించుట ద్వారా ఇతరుల జీవితాలు ఎంత బాగా కొనసాగుతున్నాయో మనం చెప్పలేము.

ఇశ్రాయేలు పదమూడవ రాజైన[1] యరొబాము II దినాలలో అలా జరిగింది. రాజుగా అతని నలబైఒక్క సంవత్సరాల పాలనా కాలములో, ఇశ్రాయేలు ఒక దేశముగా రాజకీయ అధికారములో, మరియు భౌతిక అభివృద్ధిలో ఉచ్చ స్థితికి చేరింది. ఇశ్రాయేలు అభివృద్ధి చెందుతున్న అదే సమయములో దాని నాశనము యొక్క బీజాలు పెరుగుతూ వచ్చాయి. యరొబాము మరణం తరువాత సుమారు ముప్పై సంవత్సరాలకు, అష్షూరీయుల ద్వారా రాజ్యము జయింపబడినది. యరొబాము యొక్క దీర్ఘకాల పరిపాలనలో రాజ్యము బాహ్యంగా అభివృద్ధి చెందినది గాని, అంతర్గతంగా చెడిపోయినది.

### అతడు సంపూర్తి చేసిన అనేక కార్యాలు

జాతి అధికారాన్ని, ఔన్నత్యాన్ని పునరద్ధరించుటలో యెరొబాము II ఏమి చేశాడు? 2 రాజులు 14:16లో "అంతట యెహోయాషు తన పితరులతో కూడ నిద్రించి షోమ్రోనులో ఇశ్రాయేలు రాజుల సమాధియందు పాతిపెట్టబడెను; అతని కుమారుడైన యరొబాము

అతనికి మారుగా రాజాయెను” అని చదువుతాము. దాని తరువాత, దైవావేశపూరితుడైన చరిత్రకారుడు యరొబాము II గూర్చి చెప్పేది మనం క్రింది వచనాలలో కనుగొంటాము:

> యూదా రాజును యెవాషు కుమారుడునైన అమజ్యా యేలుబడిలో పదునైదవ సంవత్సరమందు ఇశ్రాయేలు రాజైన యెహోయాషు కుమారుడగు యరొబాము షోమ్రోనులో ఏలనారంభించి నలువదియొక సంవత్సరములు ఏలెను. ఇతడును ఇశ్రాయేలువారు పాపము చేయుటకు కారకుడగు నెబాతు కుమారుడైన యరొబాము చేసిన పాపములను విడువక అనుసరించి యెహోవా దృష్టికి చెడుతనము జరిగించెను. గత్హేపెరు ఊరివాడైన అమిత్తయికి పుట్టిన తన సేవకుడైన యోనా అను ప్రవక్త ద్వారా ఇశ్రాయేలీయుల దేవుడగు యెహోవా సెలవిచ్చిన మాట చొప్పున ఇతడు హామాతునకు పోవు మార్గము మొదలుకొని మైదానపు సముద్రము వరకు ఇశ్రాయేలువారి సరిహద్దును మరల స్వాధినము చేసికొనెను ఏలయనగా అల్పులేమి, ఘనులేమి ఇశ్రాయలువారు పొందిన బాధ ఘోరమైనదనుకొనెను. ఇశ్రాయేలను పేరు ఆకాశము క్రిందనుండి తుడిచి వేయనని యెహోవా సెలవిచ్చియుండెను గనుక యెహోయాషు కుమారడైన యరొబాము ద్వారా వారిని రక్షించెను.
>
> యరొబాము చేసిన యితర కార్యములను గూర్చియు, అతడు చేసినదాని నంతటిని గూర్చియు, అతని పరాక్రమమును గూర్చియు, అతడు చేసిన యుద్ధమును గూర్చియు, దమస్కు పట్టణమును యూదావారికి కలిగియున్న హమాతు పట్టణమును ఇశ్రాయేలువారి కొరకై అతడు మరల పట్టుకొనిన సంగతిని గూర్చియు ఇశ్రాయేలు రాజుల వృత్తాంతముల గ్రంథమందు వ్రాయబడియున్నది. యరొబాము తన పితరులైన ఇశ్రాయేలు రాజులతో కూడ నిద్రించిన తరువాత అతని కుమారుడైన జెకర్యా అతనికి మారుగా రాజాయెను (2 రాజులు 14:23–29).

## యరొబాము యెక్క గొప్పతనము

ఈ వాక్యభాగం, ప్రవక్త రచనలలో ఉన్న యితర ఆధారాలు, భూసంబంధంగా చూస్తే, యరొబాము II గొప్ప రాజు ఎందుకు అయినాడో నమ్ముటకుగల కారణాలను యిస్తున్నాయి.

*పాలనా కాలం.* అతను గొప్పవాడు ఎందుకంటె. మొదట అతడు 41 సంవత్సరములు పరిపాలించాడు. ఉత్తర రాజ్యములో ఏ ఇతర రాజుకంటే కూడ దీర్ఘకాలం పరిపాలించాడు. ఏ రాజైనా దీర్ఘకాలం పరిపాలిస్తే సాధారణంగా అతని రాజ్యము అభివృద్ధి చెందుతుందని అర్థము.

*సైనిక విజయం మరియు విస్తరింపబడిన సరిహద్దులు.* దీనితో పాటు అయన సైనిక విజయాలు యరొబాము గొప్ప రాజని సూచిస్తున్నాయి. లేఖనాలు, మనకు అతని గూర్చి “హమాతునకు పోవు మార్గము మొదలుకొని మైదానపు సముద్రము వరకు ఇశ్రాయేలు వారి సరిహద్దును మరల స్వాధీనము చేసికొనెను” అని చెబుతున్నాయి (2 రాజులు 14:25ఎ),[2] యోనా[3] ప్రవచించినట్లుగానే “దమస్కు పట్టణమును యూదావారికి కలిగియున్న హమాతు పట్టణమును ఇశ్రాయేలు వారి కొరకై అతడు మరల పట్టుకొనెను” (14:28). మరోవిధంగా, ఇశ్రాయేలీయులను అనేక సంవత్సరములు బాధించిన సిరియనులు లేక అరామీయులను యరొబాము II జయించాడు. అతని విజయాలు ఇశ్రాయేలీయుల సరిహద్దులను విశాలపరిచాయి.

యరొబాము ఆక్రమణలు లేక గెలుపులు తన తండ్రి సైనిక విజయాలను అనుసరించి

ఉన్నాయి. తత్ఫలితంగా, ఇశ్రాయేలు, యూదా రెండూ కలిపి దావీదు రాజ్యము కలిగియున్న భూభాగమంతటిని స్వాధీనపరచుకొన్నారు.[4]

*అభివృద్ధి.* యరొబాము గొప్ప అభివృద్ధి ఉన్న కాలములో పరిపాలించటం అతని గొప్పతనము. అతని పరిపాలనా కాలములో ఉత్తర రాజ్య ప్రజలను గూర్చి ఆమోసు ప్రవచించాడు (ఆమోసు 7:11 చూడు) మరియు ఆ రాజ్య అభివృద్ధిని తెలియజేస్తూ, "చలికాలపు నగరులను వేసవికాలపు నగరులను, దంతపునగరులను" (ఆమోసు 3:15) సూచిస్తున్నాడు (ఇంకా చూడు 4:1; 5:11; 6:4-6, 11).

యరొబాము విజయాన్ని గూర్చి ఒక రచయిత ఇలా ముగింపునిచ్చాడు, "యరొబాము పాలనలో రాజ్యము (ఉత్తర రాజ్యము) గొప్ప మహిమను పొందింది.[5]"

**యరొబాము విజయానికి మూలం**

తన శత్రువుల మీద యరొబాము దేశానికి మహిమ, ప్రజలకు అభివృద్ధి తెస్తూ ఎందుకు విజయం సాధించాడు? అతడు సాధారణంగా బహు సామర్థ్యము కలగిన వ్యక్తియై యుండగా, అతని అంతర్గత సామర్థ్యం అతని విజయాలలో పూర్తిగా వివరింపబడలేదు. అంతేగాక, అతని కార్య నెరవేర్పులు దేవుని ఆశీర్వాదములవలన జరిగినవని గ్రంథం స్పష్టం చేస్తుంది. "ఏలయనగా, అల్పులేమి ఘనులేమి ఇశ్రాయేలు వారికి సహాయులెవరును లేకపోయిరి. యెహోవా ఇశ్రాయేలు వారు పొందిన బాధ ఘోరమైనదనుకొనెను" (2 రాజులు 14:26).[6] దేవుడు ఇశ్రాయేలీయులు నిమిత్తం చింతపడ్డాడు. ఇశ్రాయేలీయులు యరొబాము II కు పూర్వం దశాబ్దాల తరబడి ఘోరముగా బాధింపబడ్డారు. ఇశ్రాయేలీయులకు ఎవరూ సహాయం చేయలేక పోయారు, కనుక దేవుడు ఇశ్రాయేలీయుల నిమిత్తం చింతపడ్డాడు వారికి సహాయం చేశాడు!

వారు నీతిమంతులవుట వలన దేవుడు వారికి సహాయం చేశాడనో, లేక వారి పాపం నుండి మారుమనస్సు పొందినందు వలన దేవుడు వారికి సహాయం చేశాడనో ఈ వాక్య భాగం చెప్పటం లేదని గుర్తించాలి. అంతేగాక ఆ వాక్యభాగం, యరొబాము II తన పితరుల ననుసరించి పాపం చేశాడని తెలియజేస్తుంది. ఒక శతాబ్దానికి ముందు యరొబాము I చేసినట్లు, ప్రజలు దూడలను ఆరాధిస్తూ ఇంకా విగ్రహారాధనలోనే ఉన్నారు! దేశ (జాతి) పాపపు స్థితికి బదులుగా, దేవుడు తన దయను, కృపను ఇశ్రాయేలీయుల పట్ల విస్తరించాడు! ఎందుకు? దేవుడు "ఇశ్రాయేలను పేరు ఆకాశము క్రిందనుండి తుడిచి వేస్తానని" చెప్పక "యెహోయాషు కుమారుడైన యరొబాము ద్వారా వారిని రక్షించెను" (2 రాజులు 14:27) అని తప్ప మరే జవాబు ఇవ్వబడలేదు. ఒకవేళ దేవుడు ఇశ్రాయేలు ప్రజలు మారుమనస్సు పొందునట్లు మరొక అవకాశం ఇచ్చాడేమో, అందుకే ఆయన వారిని రక్షించి దీవించాడు. అయినప్పటికి, ముఖ్యమైన విషయం, యరొబాము II విజయాలు దేవునికి ఆపాదించవచ్చును.

## అనేకమైన అతని అపజయాలు

యరొబాము IIను ఏ ఆత్మీయ రోగం బాధించింది? దేవుని ప్రమాణాన్నిబట్టి అతడు రాజుగా అపజయం పొందాడు. "ఇతడును ఇశ్రాయేలువారు పాపము చేయుటకు కారకుడగు నెబాతు కుమారుడగు యరొబాము చేసిన పాపములను విడువక అనుసరించి యెహోవా

దృష్టికి చెడుతనము జరిగించెను" (2 రాజులు 14:24) అని చెప్పటం తప్ప, రెండవ రాజులు అతని అపజయాలను గూర్చి వివరంగా ఏమి చెప్పలేదు. అయితే, ఇశ్రాయేలీయుల మీదికి శిక్ష తెచ్చుటకు ఈ అపజయం చాలు. ఇతర దేవతలను ఆరాధించటం, దేవుని నుండి నాశనాన్ని ఆహ్వానించటమే. యరొబాము పరిపాలనలో ఉత్తర రాజ్య ప్రజలు ఎంత లోతుగా మునిగిపోయారో కనుగొనుటకు, మనం ఆమోసు గ్రంథాన్ని పరిశీలించాలి. ఆమోసు యూదానుండి ఇశ్రాయేలీయులను ఖండించుటకు ఉత్తర రాజ్యం ప్రవక్త. అతడక్కడికి వెళ్లిన తరువాత, అతడేమి బోధించాడో తెలిసికొనుటకు మనం అమజ్యా చెప్పిన మాటలు చదువాలి. ఈ ప్రవక్త యరొబాముకు కబురు చేసి, ఆమోసును నిందించాడు: "అప్పుడు బేతేలులోని యాజకుడైన అమజ్యా ఇశ్రాయేలు రాజైన యరొబామునకు వర్తమానము పంపి ఇశ్రాయేలీయుల మధ్య ఆమోసు నీమీద కుట్ర చేయుచున్నాడు; యరొబాము ఖడ్గముచేత చచ్చుననియు, ఇశ్రాయేలీయులు తమ దేశమును విడిచి చెరలోనికి పోవుదురనియు ప్రకటించుచున్నాడు, అతని మాటలు దేశము సహింపజాలదు అని తెలియజేసెను" (ఆమోసు 7:10, 11). అమజ్యా తెలియజేసిన విషయం మొత్తం కచ్చితమైనది కాదు,[7] అయితే ఆమోసు తప్పని సరిగా దేశము యొక్క నాశనాన్ని ప్రకటించాడు.[8]

ఇశ్రాయేలు ఎందుకు నాశనం చేయబడాలి? ఆమోసు ప్రకారము, ఇశ్రాయేలీయులను ఖండించుటకు సంబంధించి అనేక వాస్తవాలు సహాయం పడవచ్చు:

(1) *చెడిపోయిన మత జీవితం.* ఇశ్రాయేలీయులు మంచి దైవభక్తిగల వారైనప్పటికి, (4:4, 5; 5:21-23); ఆ జనాంగం ఖండించబడినది. ఎందుకు? (ఎ) ప్రజలు విగ్రహాలను ఆరాధించారు (2 రాజులు 14:24; 1 రాజులు 12:25-33), కొన్ని సార్లు యెహోవా ఆరాధనను ఇతర దేవతల ఆరాధనలతో కలిపి చేయటం స్పష్టమే (2:7, 8). (బి) వారు బేతేలులో, గిల్గాలులో ఆరాధించినప్పుడు ధర్మాశాస్త్ర ప్రకారం వారు ఆరాధించలేదు. (సి) వారారాధించినప్పుడు తప్పు వైఖరులను ప్రదర్శించారు (8:4-6). (డి) నీతియుక్తమైన జీవితం కలిగి వారు ఆరాధించలేదు (5:21-24). (ఇ) దేవునికి వాస్తవంగా సమర్పించుకొన్నవారిని గౌరవించలేదు (2:11; 7:10-17). (ఎఫ్) వారి మతానికి నమ్మకంగా ఉండలేక పోయ్యారు (3:1, 2; 6:2; 9:7). దేవుని ప్రజలకు ఉండవలసిన ఆత్మీయ స్థితి పట్ల వారికి సంబంధం లేకుండ పోయింది (6:1, 6, 7).

(2) *పేదలను నిరాదరించుట.* ఇశ్రాయేలు సంపన్న దేశమైనప్పటికి, దేశ సంపద పేదల అనుభవముతో ధనాన్ని కూడ బెట్టుకొన్న కొద్దిమంది వ్యక్తుల చేతులలో ఉండటం స్పష్టం (చూడుము ఆమోసు 2:6, 7; 4:1; 5:11, 12; 8:5). ధనవంతులు సోమరితనముతో విలాసవంతంగా, వారు కోరుకొన్న ప్రతిదీ, హెచ్చుగా తింటూ – అందమైన ఇళ్ళు, అకర్షణీయమైన ఉపకరణాలు, నాణ్యమైన ఆహారము, మరియు వినోదము కలిగి జీవించారు. అయినప్పటికి, వారు పేదలు, బలహీనులపై అవకాశం తీసుకొని వారిపై జీవించె జీవనవిధానాన్ని కొనసాగించారు – వారిని మోసగించటం, నిరాదరించటం చివరికి వారిని అమ్మటం కూడ చేసేవారు.

(3) *సిగ్గుమాలిన మరియు బహిరంగ అవినీతి* (2:7బి, 8).

(4) *దుర్మార్గమైన వ్యాపార లావాదేవీలు* (8:4-6).

(5) *కలుషితమైన న్యాయస్థాన విధానం* (5:12).

(6) *తప్పయిన రాజకీయ తత్వజ్ఞానం.* వారి రాజకీయ తత్వజ్ఞానం తప్పయినది, దానిలో వారు తమ అధికారాన్ని అభివృద్ధిని దేవుని సహాయం లేకుండ వారే సొంతంగా పొందినట్టు ఆలోచించారు (6:13; చూడు 6:8).

ఇశ్రాయేలీయుల స్థితిని మనమెలా సంక్షేపింపగలము? సమాజమంతా దుష్టమైనదే. వారు విగ్రహాలను ఆరాధించటంవలన, వారి మత సంబంధ జీవితం చెడిపోయింది; ధనవంతులు పేదలను ఆదరించటం వలన వారి సామాజిక వ్యవస్థ చెడిపోయింది; పురుషులు వేశ్యల యొద్దకు పదేపదే పోవుటవలన వారి కుటుంబ వ్యవస్థ చెడిపోయినది; వారి వ్యాపారస్తులు నీతిమాలిన వ్యాపార క్రియలలో పాల్గొనుటవలన, వారి వ్యాపారం చెడిపోయింది, వారు వారి సైనిక విజయాలపై దేవునియందు నమ్మిక యుంచక తమపై తాము నమ్మికయుంచుట వలన వారి సైనిక వ్యవస్థ చెడిపోయినది. ఆమోసు ప్రకారము, వారి జీవితములో ప్రతి దశ – మత సంబంధమైన, సాంఘీక, కుటుంబ, వ్యాపార, న్యాయ మరియు రాజకీయ దశలన్ని వారి పాపమువలన కలుషితమై పోయాయి.

యరొబాము II పరిపాలన కాలములో ఇశ్రాయేలీయులు అభివృద్ధి చెందినట్లు, శక్తివంతంగా ఉన్నట్లు కనిపిస్తుంది, కాని అంతర్గతంగా జనాంగం క్షీణిస్తుంది. అతని కృత్రిమ విజయాల క్రింద, అతని రాజ్యపు ఆత్మ క్షీణించిపోయింది. వాస్తవంగా, గొప్ప రాజుగా కనిపించే ఇతను మరణిస్తున్న దేశంపై అధికారస్థానం వహించాడు.

## మన కొరకు పాఠాలు

### దేవుడు మరియు విజయము

యరొబామును గురించి, ఆయన పరిపాలించిన దేశాన్ని గురించి లేఖనాలలో ఇవ్వబడిన వాస్తవాలు, దేవుని గురించి మరియు తన ప్రజలను గూర్చి ఆయన తెలుసుకొను విధానాన్ని మనకు చెబుతున్నాయి.

(1) *దేవుని దృష్టిలో, సైనిక బలం మరియు ఆర్థిక విజయాలు ఆత్మ సంబంధమైన విలువలకు ప్రత్యామ్నయంగా అంగీకరించదగినవి కావు.* యరొబాము II విజయవంతమైన రాజు, అయితే అతడు దేవుని చారిత్రిక వృత్తాంతాల పట్ల తక్కువ శ్రద్ధకనుబరిచాడు ఎందుకంటె, (ఎ) తనను తానే దుష్టుడు మరియు (బి) దేవుని ప్రజల ఆత్మ సంబంధమైన చరిత్రకు కొంచం కూడ లాభకరంగా ఉండునట్లు సహకరించలేక పోయాడు. ప్రసిద్ధ ప్రజలు మరియు కోటెశ్వరులు ప్రముఖంగా ప్రత్యేకాకర్షణగా ఉన్నారు, కాని దేవుడు తన రాజ్యములో తగ్గింపుతో సేవ చేసేవారిని గొప్పగా గుర్తిస్తాడు. ఇరవై ఒకటవ శతాబ్దంలోని బలవంతులు గొప్పవారు అయిన వ్యక్తులు, ఆత్మ సంబంధమైన విలువలను హత్తుకొనుటలో వారు అపజయమొందటాన్ని వారి గొప్పతనము, బలము సరి చేయలేవని వారు గుర్తించాలి! సంపన్నంగానో, విజయవంతంగానో ఉండటం కంటె, విశ్వాసముతో దేవుని సేవించుట ఎంతో ప్రముఖ్యం.

(2) *ఒక వ్యక్తి లేదా దేశము అనీతిమంతంగా ఉన్నప్పటికి దేవుడు ఆ వ్యక్తిని, ఆ దేశమును దీవించవచ్చును.* యరొబాము దినాలలో ఆయన ఇశ్రాయేలీయులను దీవించాడు;

ఎందుకంటె, గత సంవత్సరాలలో ఒక జాతి ఘోరంగా బాధింపబడినందుకు దేవుడు దానిపై జాలిపడ్డాడు. నేడు దేవుడు, దయపొందుటకు తగనివారిని ఎన్నుకొని వారిని భౌతికంగా ఆశీర్వాదించుట ద్వారా వారిపై దయ కనికరము చూపిస్తాడు! ఆయన ఏమి చేయాలో లేక ఎవరిపై దయ కనికరము చూపిస్తాడు! ఆయన ఏమి చేయాలో లేక ఎవరిని దీవించాలో దేవునికి మనం చెప్పగూడదు. ఒక రోజు దుష్టులు తమ దుష్టత్వానికి ఇశ్రాయేలీయుల వలెనే మూల్యం చెల్లించాలని దేవుడు చెప్పిన మాట మనం గుర్తుంచుకోవాలి, యరొబాము పాలనా కాలములో దీవింపబడినప్పటికి, చివరకు నాశనం చేయబడుట ద్వారా వారి పాపానికి మూల్యం చెల్లించారు.

(3) *ఆత్మీయ దృక్పథంనుండి, పరిస్థితులెప్పుడూ అవి కనిపించినట్లుగా ఉండవు.* అంతర్గతంగా, ఆత్మీయంగా ప్రజలు మరణిస్తూ లేక మరణించి యుంటుండగా – ఇశ్రాయలీయులు కనిపించినట్లు – వారు బలవంతులైనట్లు, అభివృద్ధి చెందినట్లు కనిపించవచ్చును. వారు యేసు వివరించిన వ్యక్తులలాగా ఉండియుండవచ్చును:

> అయ్యో, వేషధారులైన శాస్త్రులారా, పరిసయ్యులారా, మీరు గిన్నెయు పళ్లెమును వెలుపట శుద్ధిచేయుదురుగాని, అవి లోపల దోపుతోను అజితేంద్రియత్వముతోను నిండియున్నవి. గ్రుడ్డి పరిసయ్యుడా, గిన్నెయు పళ్లెమును వెలుపల శుద్ధియగునట్టుగా ముందువాటి లోపల శుద్ధిచేయుము.
>
> అయ్యో, వేషధారులైన శాస్త్రులారా, పరిసయ్యులారా, మీరు సున్నము కొట్టిన సమాధులను పోలియున్నారు. అవి వెలుపల శృంగారముగా అగుపడును గాని లోపల చచ్చినవారి యెముకులతోను నిండియున్నవి. అలాగే మీరు వెలుపల మనుష్యులకు నీతిమంతులుగా నగపడుచున్నారు గాని, లోపల వేషధారణతోను అక్రమముతోను నిండియున్నారు (మత్తయి 23:25–28).

మనలో ప్రతి ఒక్కరము, చెడు ఆలోచనలకు చోటిస్తూ మరియు దాచబడిన పాపాలను అభ్యసిస్తూ ఉండగా, అదే సమయములో నీతిమంతులముగా నటిస్తూ, వేషధారణను ప్రదర్శింపకుండ మనలను మనమే పరీక్షించుకొనవలెను.

(4) *మనము ఎమైయున్నామో దేవునికి తెలుసు.* మనము అంచనా చేసేదానికి భిన్నంగా ఆయన ప్రజలను అంచనా వేయుటమే కాదు, కానీ దేవునికి ప్రతివారిని గూర్చిన సత్యము తెలుసు! దేవుని నుండి మన పాపాలు దాచుటకు మనము ప్రయత్నించినప్పుడు, అదెప్పటకీ ఫలించదు. సార్దిసులోని సంఘానికి దేవుడిలా చెప్పాడు, “నీ క్రియలు నేనెరుగుదును ఏమనగా, జీవించుచున్నావన్న పేరు మాత్రమున్నదిగాని నీవు మృతుడవే” (ప్రకటన 3:1). మనం నిజంగా ఏమిటో ఇతరులకు తెలియక పోవచ్చును, కాని దేవునికి తెలుసు!

---

సూచనలు

[1]యరొబాము II క్రీ.పూ. 793 నుండి 753 వరకు ఇశ్రాయేలీయులను పరిపాలించాడు. అతడు తన తండ్రియైన యెహోయాషు (లేక యోవాషు) తరువాత రాజయ్యాడు, ఇతని తరువాత ఇతని కుమారుడు జెకర్యా రాజయ్యాడు. [2]హమాతు లెబనానుకు ఉత్తరంగా ఉంది, మరియు మృత సముద్రానికి ఆరాబా సముద్రమని మరి యొక పేరు ఉంది. (David Alexander and Pat Alexander, eds., *Eerdmans' Handbook to the Bible* [Herts, England: Lion Publishing, 1973; reprint, Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1983], 277.) [3]మొదటి రాజుల 14లో మాట్లాడిన ప్రవక్త నీనెవేకి వ్యతిరేకంగా ప్రవచించమని పంపబడిన ఆ యోనాయే (యోనా 1:1). [4]R. D. Patterson

and Hermann J. Austel, "1, 2 Kings," in *The Expositor's Bible Commentary*, vol. 4, *1 Kings-Job* (Grand Rapids, Mich.: Zondervan Publishing House, 1988), 231. [5]Herbert Lockyer, *All the Kings and Queens of the Bible* (Grand Rapids, Mich.: Zondervan Publishing House, 1961), 164. [6]2 రాజులు 14:26లో "కట్టుబానిస లేదా స్వేఛ్ఛాపరు కాదు" అను ఉద్దేశం సందేహస్పదం. తర్జుమాలు వేరువేరుగా ఉన్నాయి: "ఎంత ఘోరంగా వారు బాధింపబడ్డారో దేవుడు చూచాడు; కుటుంబము లేక ఇతరుల రక్షణలో ఎవరూ క్షేమంగా లేరు, ఇశ్రాయేలు వారు ఆధరణ లేకుండ విడిచిపెట్టబడ్డారు" (REB); "దేవుడు ఇశ్రాయేలీయుల ఘోర బాధను చూచాడు, బానిసగాని స్వతంత్రుడుగాని లేడు, ఇశ్రాయేలుకు సహాయులెవరూ లేరు" (NAB); "ఇశ్రాయేలీయులు బాధ బహు ఘోరముగా ఉన్నట్లు యెహోవా చూచెను, దాసుడుగాని, స్వతంత్రుడు గాని ఇశ్రాయేలుకు సహాయం చేయుటకు ఎవరూ లేరు" (NJB); "ఇశ్రాయేలులో ప్రతివారు ఎంత ఘోరంగా బాధింపబడుతున్నారో దేవుడ చూచాడు, బానిస, స్వతంత్రుడు అని లేకుండా బాధింపబడుతున్న ఇశ్రాయేలీయులకు సహాయకుడెవరూ లేరు" (NIV). [7]ఆమోసు ఆ సందర్భంగా యెరొబాము కత్తి చేత హతమవుతాడని ప్రవచించాడు. ఆమోసు సందేశాన్ని అమజ్యా తన స్వప్రయోజనం కొరకు మార్చి వేశాడని వ్యాఖ్యాన కర్తలు నమ్ముతారు. మరొక సాధ్యత, అమజ్యా ఆమోసు మాటలను తప్పు వ్యాఖ్యానించాడు, అది దేవుడు "కత్తి చేత యెరొబాము కుటుంబమునకు విరోధముగా లేస్తారు" అని (ఆమోసు 7:9). "యెరొబాము కుటుంబము," యెరొబాముదై యుండక పోవచ్చును. (Charles L. Feinberg, *The Minor Prophets* [Chicago: Moody Press, 1990], 113-14.) చూడు, ఉదా. ఆమోసు 4:1–12; 5:27; 6:7; 7:17.